బెంగాల్ అసెంబ్లీని రద్దు చేసిన గవర్నర్

విశ్వంభర, నేషనల్ బ్యూరో : ఐదేళ్ల కాలపరిమితి ముగియడంలో బెంగాల్ అసెంబ్లీని గవర్నర్ ఆర్ఎన్ రవి రద్దు చేశారు. ఇటీవల జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 293 స్థానాలకు గాను 207 సీట్లలో నెగ్గిన బీజేపీ, మమతా బెనర్జీ నేతృత్వంలోని 15 ఏళ్ల తృణమూల్ కాంగ్రెస్ పాలనకు ముగింపు పలికింది. శనివారం నాడు బెంగాల్‌లో కొత్త ప్రభుత్వం కొలువు దీరనుంది. శుక్రవారం బీజేపీ శాసన సభాపక్షనేతను ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఎన్నుకోన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత అసెంబ్లీని గవర్నర్ రద్దు చేశారు.మరోవైపు, తాను ఓడినా సీఎం పదవికి రాజీనామా చేయనని మమతా బెనర్జీ ప్రకటించడంతో బెంగాల్‌లో రాజకీయాలు వేడెక్కాయి. ఇప్పటికే ఎన్నికల పరాజయంతో తృణమూల్ కాంగ్రెస్ డీలా పడగా, తాజాగా మమత నిర్వహించిన ఓ కీలక సమావేశానికి తొమ్మిది నుంచి పది మంది ఎమ్మెల్యేలు గైర్హాజరైనట్లు తెలుస్తోంది. తృణమూల్ నుంచి 80 మంది ఎమ్మెల్యేలు విజయం సాధించగా, ఈ సమావేశానికి 70 మంది మాత్రమే హాజరైనట్లు వార్తా కథనాలు వెలువడ్డాయి. అయితే, రాష్ట్రంలో అధికారం కోల్పోయిన తర్వాత భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు, పార్టీ శ్రేణుల్లో నిరుత్సాహాన్ని తొలగించేందుకు ఈ సమావేశం నిర్వహించారు. కానీ దీనికి ఎమ్మెల్యేలు హాజరుకాకపోవడంతో పార్టీలో చీలిక ఏర్పడిందా అనే ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. అయితే, ఆ ఊహాగానాలను టీఎంసీ తోసిపుచ్చింది. గైర్హాజరుపై వారు ముందుగానే సమాచారం ఇచ్చారని పేర్కొంది. ఇదిలా ఉండగా, బెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన తర్వాత పలు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు నెలకొన్నాయి. బీజేపీ కార్యాలయాలపై దాడులు, విధ్వంస ఘటనలు నమోదవుతున్నాయి. మరోవైపు టీఎంసీ కార్యాలయాలపై కూడా దాడులు జరిగినట్లు సమాచారం. గుర్తుతెలియని వ్యక్తులు టీఎంసీ కార్యాలయాన్ని ధ్వంసం చేసి ఫర్నిచర్, జెండాలు, పోస్టర్లు చించివేసినట్లు స్థానిక వర్గాలు చెబుతున్నాయి. హౌరా నగరంలోని శివ్‌పుర్ ప్రాంతంలో గురువారం ఘర్షణ వాతావరణం నెలకొంది. చౌరబస్తీ ప్రాంతంలో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ), భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కార్యకర్తల మధ్య వాగ్వాదం జరిగింది. మాటల తూటాలు, పరస్పర ఆరోపణలతో మొదలైన వివాదం కొద్దిసేపటికే హింసాత్మకంగా మారింది. ఈ ఘటనలో కనీసం ఒకరు గాయపడ్డారు. దీంతో ఆ ప్రాంతమంతా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే హౌరా సిటీలో భారీగా బలగాలను మోహరించారు. చౌరబస్తీ ప్రాంతంలో గుంపులను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ప్రస్తుతం ప్రాంతంలో భద్రతను కట్టుదిట్టం చేశారు.మరోవైపు, హౌరా పోలీస్ కమిషనర్ అఖిలేశ్ చతుర్వేది ఘటనపై స్పందించారు. రాజకీయ ఘర్షణలో ఒకరు గాయపడినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారని చెప్పారు. ఘటనలో పాల్గొన్న వారిని గుర్తించి త్వరలోనే అరెస్టు చేస్తామని వెల్లడించారు. ఇక, ఈ ఘటనపై బీజేపీ తీవ్ర ఆరోపణలు చేసింది. బీజేపీ విజయోత్సవాల సందర్భంగా ఓ గుంపు తమపై 12 నుంచి 15 బాంబులు విసిరారని తెలిపారు. ఏడు నుంచి ఎనిమిది రౌండ్ల కాల్పులు జరిపారని పేర్కొన్నారు. బీజేపీ విజయం సందర్భంగా తమ ప్రాంతంలో సంబరాలు చేసుకుంటుండగా కొందరు వ్యక్తులు వచ్చి దుర్భాషలాడారని, అనంతరం ఇటుకలు, గాజు సీసాలతో దాడి చేశారని స్థానికులు పేర్కొన్నారు. ఈ ఘటనలో 12 నుంచి 15 మంది వరకు గాయపడినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వారంతా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. అయితే అధికారికంగా పోలీసులు గాయపడిన వారి సంఖ్యను ఇంకా వెల్లడించలేదు.

తెలంగాణలో భవిష్యత్తు బిఆర్ఎస్ దే

విశ్వంభర, కోదాడ : మాయమాటలతో అమలు సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి వి మాటలే తప్ప ప్రజలకు ఒక మంచి పని చేయలేదని, కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసుగిపోయారని, తెలంగాణలో భవిష్యత్తు బి ఆర్ ఎస్ పార్టీ దేనిని, బిఆర్ఎస్ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రిగా కేసీఆర్ తెలంగాణ ప్రజలు కోరుకున్న పాలన అందిస్తారని, కాంగ్రెస్ పాలనలో జరిగిన అరాచకాలు అన్నిటిని మూటగట్టి వారి ఒప్ప చెపుతామని బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. గురువారం కోదాడలోని గుడి గుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో మాజీ ఎమ్మెల్యే,బీఆర్ఎస్ ఇన్చార్జి బొల్లం మల్లయ్య యాదవ్ అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో హరీష్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యాలను ఎండగడుతూ, స్థానిక కాంగ్రెస్ నాయకత్వంపై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. భవిష్యత్తు బీఆర్ఎస్ దే అని స్పష్టం చేస్తూ కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. కాంగ్రెస్ పాలనలో అడుగడుగునా రైతులు అవస్థలు పడుతున్నారని, ఎరువులు దొరక్క,చివరికి పండిన పంట కొనుగోలు చేయక రైతులు దీన వ్యవస్థలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి గానీ జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గాని ఏనాడైనా ఐకెపి కేంద్రాలను సందర్శించి రైతుల బాధలు తెలుసుకున్నారని ప్రశ్నించారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూలీలు దొరక్కపోతే బీహార్ నుంచి ప్రత్యేక రైలులో పిలిపించి రైతులను ఆదుకున్నారని అన్నారు. 2 లక్షల ఉద్యోగాలు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, మహిళలకు రూ. 2500 ఇస్తామని చెప్పి నిరుద్యోగులు, విద్యార్థులు, రిటైర్డ్ ఉద్యోగులు ఇలా అన్ని వర్గాల ప్రజలను ఈ ప్రభుత్వం దారుణంగా మోసం చేసింది అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ గ్రాఫ్ రోజు రోజుకు పడిపోతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికీ 70 సార్లకు పైగా ఢిల్లీకి వెళ్లారు కానీ ఏమి సాధించారని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలు గాలికి వదిలేసి గాంధీభవన్ కు చక్కర కొడుతూ కాలం గడుపుతున్నారన్నారు.ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చ క పొగ, పైగా కేసీఆర్ మైనారిటీలకు ఇచ్చిన ప్రయోజనాలను సైతం రేవంత్ రెడ్డి ఆపేశాడు అని విమర్శించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు బాత్ కరోడో మే కామ్ పకోడో మే అన్నట్లుగా ఉంది అని ఎద్దేవా చేశారు.ఎస్సీఎస్టీ కార్పొరేషన్ల ద్వారా ఈ రెండున్నరేళ్ల పాలనలో ఏ ఒక్కరికీ ఒక్క రూపాయి లబ్ధి కూడా జరగలేదు అన్నారు.కేసీఆర్ పాలనలో కాళేశ్వరం జలాలతో ఈ ప్రాంతంలోని పొలాలు పంటలు పండయి అన్నారు. గతంలో మంత్రిగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏనాడైనా కోదాడకు గోదావరి జలాలను తీసుకురాగలిగారా అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాకే ఎస్సారెస్పీ ఫేజ్ 2 పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగునీరు అందించాం అని గుర్తు చేశారు.ఎన్నికల్లో ఓడిపోయినా మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ నిత్యం ప్రజల్లో ఉంటున్నాడు అని, కానీ గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యే మాత్రం కేవలం ఆన్లైన్ కే పరిమితమైంది అని విమర్శించారు.పసలేని ఈ కాంగ్రెస్ పాలన ఎప్పుడెప్పుడు పోతుందా అని

, మళ్లీ కేసీఆర్ పాలన రావాలని బలంగా కోరుకుంటున్నారు అన్నారు.కరోనా కష్టకాలంలో కూడా కేసీఆర్ రైతుబంధు ఆపలేదు,ఆనాడు కరోనా సమయంలో 93 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లను కొన్న ఘనత కెసిఆర్ ది అన్నారు. ఈ యాసంగిలో 90 లక్షల మెట్రిక్ టన్నులు కొంటామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం, ఇప్పటి వరకు కేవలం 17 లక్షల టన్నుల వడ్లను మాత్రమే కాంగ్రెస్ కొన్నది అన్నారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఐకేపీ కేంద్రాలకు వెళ్లి రైతుల బాధలు చూడాలి అని సూచించారు. అమాయకుడైన బీఆర్ఎస్ కార్యకర్త రాజేష్‌ను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయంగా పొట్టనబెట్టుకుంది అని,బీఆర్ఎస్ ప్రభుత్వంఅధికారంలోకి వచ్చాక ఆ లెక్కలన్నీ ముంగటేస్తాం, ప్రతి ఒక్కరి తాట తీస్తాం అని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యేగా మంజూరు చేయించిన పథకాలను తమ పథకాలుగా మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలు చెప్పుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో మాజీ రాజ్యసభ సభ్యులు జిల్లా పార్టీ అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్, ఉమ్మడి జిల్లాలోని పలువురు మాజీ ఎమ్మెల్యేలు , సీనియర్ నాయకులు, కోదాడ నియోజకవర్గంలోని అన్ని మండలాలు పార్టీ అధ్యక్షులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

భూభారతి రెవిన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలి

రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి

విశ్వంభర, భువనగిరి ప్రతినిధి : భూభారతి రెవిన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తులు, సాదా బైనామా, ధాన్యం కొనుగోలు, ప్రభుత్వ భూములు పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి మండల తహసీల్దార్ లను ఆదేశించారు.గురువారం ఆయన ఛాంబర్ లో మండల తహసీల్దార్ లతో భూ భారతి, రెవిన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియర్ చేయాలని అన్నారు. భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం బస్తాలను లారీల ద్వారా సకాలంలో మిల్లులకు తరలించాలన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలనీ తెలిపారు.సాదా బైనామా దరఖాస్తులను పరిశీలించి, పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ ,రెవిన్యూ డివిజనల్ అధికారులు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, మండల తహసీల్దార్ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గురుకులాల్లో బోధనకే ప్రాధాన్యం

- ఓడీపై హెడ్ఆఫీస్‌లో కొనసాగుతున్న సుదీర్ఘ కాలంగా టీచింగ్ స్టాఫ్ డిప్యూటేషన్లు రద్దు
- విద్యార్థులకు నాణ్యమైన బోధన లేమి నష్టాన్ని నివారించేందుకే నిర్ణయం
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాలతో చర్యలు

విశ్వంభర, హైదరాబాద్ : హైదరాబాద్: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థలో బోధన వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విద్యా సంస్థల్లో బోధన సిబ్బంది కొరత కారణంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, హెడ్ఆఫీస్‌తో పాటు ఇతర విభాగాల్లో ఓడీ (డిప్యూటేషన్)పై సుదీర్ఘ కాలం గా విధులు నిర్వహిస్తున్న టీచింగ్ స్టాఫ్ డిప్యూటేషన్లను రద్దు చేస్తూ TGSWREIS కార్యదర్శి శారద గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు వివిధ టీచింగ్ హోదాల్లో పనిచేస్తున్న సుమారు 16 మంది సిబ్బందిని తిరిగి వారి పూర్వ స్థానానికి పంపిస్తూ ఆదేశాలు వెలువడ్డాయి.గత కొంతకాలంగా గురుకుల విద్యాసంస్థల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉండగా, మరోవైపు కొందరు టీచింగ్ సిబ్బంది దీర్ఘకాలంగా హెడ్ఆఫీస్‌లోనే కొనసాగుతున్నారనే అంశంపై ఉపాధ్యాయ సంఘాలు, ఉద్యోగ సంఘాలు, పలువురు టీచింగ్ సిబ్బంది సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు .ఈ నేపథ్యంలో విద్యార్థుల ప్రయోజనాలను ప్రథమ ప్రాధాన్యంగా తీసుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు పరిస్థితిపై సమగ్ర సమీక్ష నిర్వహించి, బోధన సిబ్బంది తిరిగి పాఠశాలల్లోనే విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చారు.గురుకుల విద్యాసంస్థల్లో విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల ఫలితాల మెరుగుదల, బోధన వ్యవస్థలో జవాబుదారీతనం పెంచే దిశగా ఈ నిర్ణయం కీలకమని ఉద్యోగ సంఘాల నాయకులు అభిప్రాయపడుతున్నారు.దీర్ఘకాలంగా కొనసాగుతున్న డిప్యూటేషన్ విధానానికి చెక్ పెట్టి, విద్యాసంస్థల్లో ఖాళీలను తగ్గిస్తూ విద్యార్థులకు పూర్తి స్థాయి బోధన అందించేందుకు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని పలువురు ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థులు తల్లిదండ్రులు స్వాగతించడంతోపాటు మంత్రి తీసుకున్న నిర్ణయాన్ని యూనియన్ నాయకులు హర్షించారు.విద్యార్థుల భవిష్యత్తు విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదన్న సంకేతంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నిర్ణయం నిలిచిందని యూనియన్ నాయకులు పేర్కొన్నారు.

రైతు భరోసా ఆలస్యానికి కేసీఆర్ అప్పులే కారణం

కాంగ్రెస్ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

విశ్వంభర, తెలంగాణ బ్యూరో : వరంగల్ రైతు డిక్లరేషన్‌ను మా ప్రభుత్వం అమలు చేస్తోందని, దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా కేటీఆర్ మాటలున్నాయని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మండిపడ్డారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దొంగే దొంగా అని అరిచినట్లుగా కేటీఆర్ తీరు ఉందని ఆయన ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ చెప్పినట్లు రెండు లక్షల రైతు రుణమాఫీ చేశామని, గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేట నియోజకవర్గాల్లో గతం కంటే రెట్టింపు స్థాయిలో రుణమాఫీ చేశామన్నారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని రుణమాఫీ పైన అసెంబ్లీ నేను సవాల్ విసిరితే స్పందించలేదని, ఇచ్చిన హామీలను అమలు కోసం సీఎం రేవంత్ రెడ్డి అహర్నిశలు కష్టపడుతున్నారని రామ్మోహన్ రెడ్డి తెలిపారు. కేసీఆర్ కుటుంబం 8 లక్షల కోట్ల అప్పును తెలంగాణ నెత్తిన పెట్టి పోయారని, ప్రతి ఎన్నికల్లో బీఆర్ఎస్ చిత్తుగా ఓడిపోయిందని, బీఆర్ఎస్ అని పార్టీ పేరు మార్చుకుంటే తెలంగాణ ప్రజలు చిత్తు చేశారని విమర్శించారు. ఇప్పటికే నాలుగు సార్లు రైతు భరోసా ఇచ్చామని, కేసీఆర్ చేసిన అప్పుల వల్లనే రైతు భరోసా కొంత ఆలస్యం అవుతోందని రామ్మోహన్ రెడ్డి తెలిపారు. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ చెప్పారని, కానీ తమ ప్రభుత్వం సన్న వడ్లు వేసిన రైతులకు రూ. 500 బోనస్ ఇస్తోందని, సీఎంని అవమానించేలా మాట్లాడితే తమ కాంగ్రెస్ కార్యకర్తలు తగిన విధంగా బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

తెలంగాణ రవాణా సంస్కరణలపై నితిన్ గడ్కరీ ప్రశంసలు

విశ్వంభర, తెలంగాణ బ్యూరో: తెలంగాణ రవాణా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న విప్లవాత్మక మార్పులపై కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రశంసలు కురిపించారు. ఈ మేరకు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఆయన ఒక లేఖ రాశారు. తెలంగాణలో రవాణా రంగం అభివృద్ధికి, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చొరవను గడ్కరీ అభినందించారు. ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా రవాణా చెక్ పోస్టుల రద్దు నిర్ణయాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. దీనివల్ల రవాణా వ్యవస్థలో అవినీతి తగ్గి, వేగం పెరుగుతుందని పేర్కొన్నారు. వాహన్, సారథి వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను సమర్థవంతంగా అనుసంధానం చేయడంపై కేంద్ర మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్‌లు, రోడ్డు సేఫ్టీ ఆడిట్‌లు నిర్వహించడం ద్వారా రోడ్డు భద్రతను బలోపేతం చేస్తున్న తీరును కొనియాడారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేసిన కృషి, సుస్థిర రవాణా వ్యవస్థ కోసం పడుతున్న శ్రమ అభినందనీయమని గడ్కరీ తన లేఖలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా తెలంగాణలో సంస్కరణలు సాగుతున్నాయని ఆయన ప్రశంసించారు.

ఈ నెల 11న సరూర్ నగర్ స్టేడియంలో మెగా జాబ్ మేళా

162 ప్రముఖ కంపెనీలు పాల్గొనే అవకాశం

విశ్వంభర, సరూర్ నగర్ : యువజన సేవలు, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఈనెల 11న సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు సరూర్నగర్ మండల తహసీల్దార్ పి. వేణుగోపాల్, సరూర్ నగర్ జిహెచ్ఎంసి సర్కిల్ 12 డిప్యూటీ కమిషనర్ బోనగిరి శ్రీనివాస్ లు సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో 162 ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయన్నారు. ఐటీ, హెల్త్, ఇండస్ట్రియల్, ఫార్మా, రిటైల్, బ్యాంకింగ్, ఫైనాన్స్, మార్కెటింగ్, సేవారంగం తదితర అనేక విభాగాలకు చెందిన సంస్థలు పాల్గొంటాయని చెప్పారు. https://satg.telangana.gov.in/prajapalana/ వెబ్ లింక్ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.

బీజేపీ దాడులకు దిగితే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు

కరీంనగర్ ఎం ల్ ఏ కార్యాలయం పై బీ జే పీ నాయకులు దాడులు చేయడం దుర్మార్గం

విశ్వంభర, హైదరాబాద్ : బీజేపీ దాడులకు దిగితే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారు అని కరీంనగర్ ఎం ల్ ఏ కార్యాలయం పై బీ జే పీ నాయకులు దాడులు చేయడం దుర్మార్గం అని మాజీ కార్పొరేషన్ చైర్మన్ దేవి ప్రసాద్ అన్నారు. ఆయన మాట్లాడుతూ దాడులను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సమర్థిస్తూ రాజకీయ విమర్శలు చేస్తే దాడులు కొనసాగుతాయని ప్రకటించడం మరిన్ని దాడులకు దిగుతామని నిస్సిగ్గుగా ప్రకటించడం దారుణం అని అన్నారు. దాడుల ద్వారా తెలంగాణను బెంగాల్ గా మార్చే కుట్ర లో భాగమే, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుందని అధికారంలోకి రావడానికి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేసిందని కేటీఆర్ విమర్శిస్తే బీజేపీ కి బాధ కలుగుతుంది. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రజలు రైతులు ఉద్యమిస్తే రైతులను అణచడానికి బీజేపీ కాంగ్రెస్ కలిసి దాడులకు దిగడం కుమ్మక్కు రాజకీయాలలో భాగమే, తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకిస్తూ బీజేపీ కేంద్ర నాయకత్వం మాట్లాడితే పెదవులు విప్పని రాష్ట్ర బీజేపీ నాయకులకు బీ ఆర్ ఎస్ పై విమర్శలు చేసే నైతిక హక్కు లేదు అని అన్నారు. ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే పాలకులు సమాధానం చెప్పాలనే కనీస సోయిలేని బీజేపీ కాంగ్రెస్ ఎదురు దాడికి దిగడం సిగ్గుచేటు. తెలంగాణ రైతాంగం ఎదురుకుంటున్న సమస్యల పరిష్కారం కోసమే బీ ఆర్ ఎస్ పార్టీ ఉద్యమాలు చేస్తున్నది ఎన్నికల కోసం కాదు, కరీంనగర్ దాడికి బాధ్యులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. అనేక డిక్లరేషన్స్ ప్రకటించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తున్న విషయాలను నిరంతరం ప్రజలకు వివరిస్తాం మీ దాడులు మమ్ములను ఆపలేవు, దాడులు ఇలాగే కొనసాగితే ప్రజల వైపు నుండి వచ్చే ఆగ్రహానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి.

కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై బీజేపీ శ్రేణుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్న

బీఆర్ఎస్ఎల్పీ ఉప నేత సబితా ఇంద్రారెడ్డి

విశ్వంభర, హైదరాబాద్ : కరీంనగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ అనుచరులు జరిపిన దాడి అత్యంత హేయమైన చర్య. ప్రజాస్వామ్యంలో విమర్శలకు తావుంటుంది కానీ, భౌతిక దాడులకు కాదని సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు.రాజకీయంగా ఎదుర్కోలేక భౌతిక దాడులకు దిగడం బీజేపీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. ఒక ఎమ్మెల్యే కార్యాలయంపైకి వచ్చి అద్దాలు పగలగొట్టి, విధ్వంసం సృష్టించడం దుర్మార్గం. ప్రశ్నిస్తే దాడి చేస్తారా?బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చినందుకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై దాడికి ప్రయత్నించడం ఏమిటీ. అవే వ్యాఖ్యలు పదే పదే మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారిపై చేస్తున్నదేవేరు....మీరు విమర్శలు చేస్తే భరించాలి..... అవే విమర్శలు మీపై చేస్తే దాడులు చేస్తారా. పట్టపగలు ఒక కీలకమైన ప్రభుత్వ కార్యాలయంపై ఇంతటి దాడి జరుగుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ఆమె ప్రశ్నించారు. పోలీసుల ముందే దాడి జరుగుతున్న ప్రేక్షక పాత్ర పోషించరన్నారు..రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పాయనడానికి ఇదే నిదర్శనం అన్నారు. ఈ దాడికి పాల్పడిన నిందితులను, వారి వెనుక ఉన్న వ్యక్తులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలి. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సబితా రెడ్డి డిమాండ్ చేశారు.బీజేపీ నాయకులు తమ గూండాగిరిని వీడాలి. ఇటు వంటి దాడులకు భయపడే ప్రసక్తే లేదు. ప్రజాక్షేత్రంలోనే మీకు తగిన బుద్ధి చెబుతాం. మా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి మరియు కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు.

ఘనంగా రాపోలు వీర మోహన్ జన్మదిన వేడుకలు

విశ్వంభర, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర చేనేత అధ్యక్షులు రాపోల్ వీర మోహన్ జన్మదిన వేడుకలు తుర్కయంజాల్ లోని చేనేత ఐక్యవేదిక ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ పుట్టిన రోజు వేడుకలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఐక్యవేదిక కమిటీ సభ్యులు వేడుకల్లో పాల్గొని అధ్యక్షులు రాపోలు వీర మోహన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సత్కరించి బాణాసంచా కాల్చారు. అలాగే పలువురు ప్రముఖులు చేనేత ఐక్య వేదిక కమిటీ సభ్యులు రాజకీయ ప్రముఖులు వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా జన్మదినాన్ని పురస్కరించుకొని మీరందరూ నాకు శుభాకాంక్షలు తెలియజేసినా ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెల్ల రఘు, వేముల ఉమారాణి , సామల స్వప్న, చెరుకు విజయ్, చెరుకు మల్లయ్య జెల్ల పర్వతాలు, అశోక్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.